క్లుప్తంగా

ఘనంగా రైతు దినోత్సవం



నర్సంపేట: పట్టణంలోని గీతాంజలి డీజీ స్కూల్‌లో రైతు దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. రైతు ప్రాధాన్యత తెలిపేలా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడారు. భారతదేశ ఐదో ప్రధానిగా సేవలు అందించిన చౌదరీ చరణ్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో రైతుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సౌజన్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



చెన్నారావుపేట: జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజీలాల్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి 46 పశువులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టే వీర్యం అందుబాటులో ఉందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మొగిలి రమ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జహంగీర్, ఇంటాస్ కంపెనీ ప్రతినిధి లవన్‌కుమార్, జీవీఓ శ్రావణ్, గోపాలమిత్రులు రమేశ్, క్లావు ప్రసాద్, మధుకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

గీసుకొండ: మండలంలోని చింతలపెల్లి శివారులో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా రూ.6,940 నగదు, 4 సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం గీసుకొండ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, రమేశ్ మీడియాకు వెల్లడించారు. దాడిలో ఎస్సై లవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

28న సర్వసభ్య సమావేశం

వర్ధన్నపేట: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 28న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీఓ రాజ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అన్నమనేని అప్పారావు అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

నేడు పంబారట్టు

పర్వతగిరి: మండల కేంద్రంలో నేడు (ఆదివారం) పంబారట్టు కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప ఆలయ కమిటీ, అయ్యప్ప స్వాములు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయం నుంచి పెద్ద చెరువు వరకు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదానం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మహాపడి పూజను విజయవంతం చేయాలి



రాయపర్తి: మండలంలోని మైలారంలో నేడు (ఆదివారం) తలపెట్టిన అయ్యప్పస్వామి మహా పడిపూజను విజయవంతం చేయాలని దాతలు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిరెడ్డి కోరారు. మహా పడిపూజ ఏర్పాట్లను వారు పరిశీలించి మాట్లాడారు. శివ గురుస్వామి ఆధ్వర్యంలో పూజ జరుగుతుందని చెప్పారు. అయ్యప్పస్వాములు పాల్గొనాలని కోరారు.

ఆర్థికసాయం



రాయపర్తి: మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన గారె ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అంబేడ్కర్ సంఘం నాయకులు శనివారం రూ.4 వేల సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గారె కిరణ్, గారె రాజు, గారె రమేశ్, గారె భాస్కర్, గారె వీరస్వామి, గారె సాయిలు, ఐత కరుణాకర్, నక్క శేఖర్, వేల్పుల అనిల్, గారె వెంకటేశ్ పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు



ఖానాపురం : పూజ చేస్తున్న భక్తులు



నర్సంపేట : విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



నర్సంపేట : దర్శనం చేసుకుంటున్న భక్తులు

నర్సంపేట: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీభూనీలా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అర్చకుడె సంపన్ను ముడుంబై రామానుజాచార్యులు వేద మంత్రోచ్ఛరణల నడుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, సభ్యులు, భక్తులు కోలాటాలు, మంగళహారతులతో ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులు ఉత్తర ద్వారం నుంచి దేవుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకుడు శ్రీఖరాచార్య రంగనాథస్వామి, ఆలయ కమిటీ సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, చింతల నిరంజన్, శింగిరికొండ రవీందర్ పాల్గొన్నారు.

పర్వతగిరి: మండలంలోని కల్లెడ గ్రామంలోని కొలను వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

ఖానాపురం: మండలంలోని ఖానాపురం, అశోక్‌నగర్, బుధరావుపేట, ధర్మారావుపేట గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్నారు.

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అర్చకుడు యాదగి రమేశ్ మూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

నల్లబెల్లి: మండలంలోని నల్లబెల్లి, గుండ్లపహాడ్, మేడపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలు, అంజనేయస్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ గందె శ్రీలత, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బోళ్ల శ్రీలత దంపతులు పూజ చేశారు.

నెక్కొండ : స్థానిక శ్రీరామలింగేశ్వరాలయంలోని సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు అర్చన చేయించుకున్నారని అర్చకులు బీవీఎస్.శాస్త్రీ తెలిపారు. కార్యక్రమంలో డింగని శేషవవన్‌కుమార్, బూర్గుపల్లి శ్రవణ్‌శాస్త్రీ, మార్త రాజు పాల్గొన్నారు.



నల్లబెల్లి : పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ శ్రీలత, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు శ్రీలత

అయ్యప్ప ఆలయంలో దివ్య పడిపూజ



నర్సంపేట : అయ్యప్పస్వామిని తీసుకొస్తున్న పడిపూజ దాత అంజయ్యగుప్తా



నెక్కొండ : శోభాయాత్ర నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు, భక్తులు

నర్సంపేట: పట్టణంలోని ధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన దివ్య పడిపూజకు దాతగా దేవునూరి అంజయ్య గుప్తా కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ శ్రీమాన్ సి.వెంకటేశ్ శర్మ గురుస్వామి గర్భగుడి నుంచి పంచలోహ అయ్యప్పస్వామి విగ్రహాన్ని దాత శిరస్సుపై ధరించి ప్రదర్శన చేశారు. అనంతరం ధ్వజస్తంభం ఎదుట 18 పడిమెట్లపై స్వామివారికి పడిపూజ, కళశ పూజ, అభిషేక పూజ నిర్వహించారు. గీతాంజలి అమరేందర్, దాసి స్వప్న గోపి, ములుగు అశోక్, తాటికొండ శ్రీనివాస్, నర్సంపేటకు చెందిన శివసాయి రియల్ ఎస్టేట్, వజినపెల్లి సుష్మ విజయ్‌కుమార్, ఎఫ్‌ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్లు నర్సంపేట, దుర్గం రాజమణి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర ట్రేడింగ్ కంపెనీ, భార్గవ ఇండస్ట్రీస్ స్వాములు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, ఇరుకుల వీరలింగం, దొడ్డ వేణు, మల్యాల రాజు, శింగిరికొండ వేణుగోపాల్, మిడిదొడ్డి బాబురావు, ఆకుల ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శోభాయాత్ర

నెక్కొండ: మండల కేంద్రంలో అయ్యప్పస్వాములు, భక్తులు ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర నిర్వహించారు. గురుస్వాములు కొములవెల్లి సంతీశ్ గుప్తా, బోళ్ల ఆనందం, శ్రీరంగం సంపత్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల నృత్యాలు, మేళ తాళాలతో పురవీధుల మీదుగా శోభాయాత్ర సాగింది. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు పలుసం పూర్ణచందర్, తోకల కుమార్వసామి, కొంకాల సతీశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో 'పీవీ' సేవలు మరువలేనివి



నర్సంపేట రూరల్ : పీవీ.నర్సింహారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న కొడారి రవి

నర్సంపేట రూరల్ : దేశాభివృద్ధిలో మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు చేసిన సేవలు మరువలేనివని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవి, లక్నేపల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబు అన్నారు. మండలంలోని లక్నేపల్లిలోని పీవీ జ్ఞాపక మందిరంలో శనివారం నిర్వహించిన పీవీ.నర్సింహారావు వర్ధంతి సందర్భంగా పీవీ.నర్సింహారావు విగ్రహానికి శనివారం వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి, రాంబాబు మాట్లాడారు. దేశానికి ప్రధానిగా తెలంగాణ నుంచి ఎంపికైన తొలి వ్యక్తి అని కొనియాడారు. ప్రధానిగా పీవీ.నర్సింహారావు ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధానిగా దేశానికి సేవలు అందించిన పీవీ.నర్సింహారావు లక్నేపల్లిలో జన్మించడం గర్వకారణమని చెప్పారు. భారత దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ప్రపంచ దేశాల ముందు భారత్‌ను అగ్రగామిగా నిలిపారని కీర్తించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఎమ్మెల్సీ వాణిదేవి పీఏ రాయపురెడ్డి, బాబుశర్మ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమ్మాలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉల్లేరావు రాజేందర్, జెడ్పీ సెకండరీ స్కూల్ హెచ్‌ఎం మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఆరెల్లి రవి

వర్ధన్నపేట: ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మునిగాల వేణు తెలిపారు. పట్టణంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి కడమంచి యాకయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి వేణు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పార్టీ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజాపోరాటాలు నిర్మిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి ఆరెల్లి రవి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆటోడ్రైవర్లు రోడ్డు పడ్డారని తెలిపారు. ఆటోడ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కొండేటి రామకృష్ణ, బొట్ల శ్రీనివాస్, యాదగిరి, సారయ్య, సాయిలు, ప్రభాకర్, రేణుక, మరుపట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి'

గీసుకొండ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు. మండలంలోని గంగదేవిపల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. జనవరి 30న మనువాదానికి వ్యతిరేకంగా తలపెట్టిన ప్రజా చైతన్య సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంద రవి, కుసుంబ బాబూరావు, కనకం సంధ్య పాల్గొన్నారు.

అధికారులకు కర్రకోత మిషన్ అందజేత



చెన్నారావుపేట: మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బాలాజీ, హనుమాన్ రైస్‌మిల్లుల యజమానులు విద్యుత్ శాఖ ఏడీ ఐలయ్యకు శనివారం కర్రకోత మిషన్ అందజేశారు. అనంతరం మిల్లుల యజమానులు మాట్లాడారు. విద్యుత్ వైర్లకు అడ్డంకిగా మారుతున్న చెట్ల కొమ్మలను తొలగించడానికి మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అనంతుల సత్యం, మండల రవి, మేడి సాయి, హంస వినోద్, శివ సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నర్సంపేట: పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీఈఓగా అఫ్రాహర్మైన్, ఎంఈఓగా వర్షితరెడ్డి, కరస్పాండెంట్‌గా మనస్విని, ప్రిన్సిపాల్‌గా హారిక, అకడమిక్ అడ్వైజర్‌గా సహస్ర, వైస్ ప్రిన్సిపాల్‌గా రాకేశ్‌తోపాటు 140 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు, పీఈటీ, బోధనేతర సిబ్బందిగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమా సుల్తానా పాల్గొన్నారు.

గీతా జయంతి వేడుకలు



నర్సంపేట: పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు 701 పద్యాలను పారాయణం చేశారు. అనంతరం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు కృష్ణారావు, జ్యోతి, రంగనాథ్‌స్వామి, వేంశెట్టి శ్రీనివాస్, రమాదేవి, ఆలయ అధ్యక్షుడు అంచూరి కృష్ణమూర్తి, చంద్రకళ, స్వరూప, మెరుగోజు రేణుక, గోదాసీపాన పద్మ, కోట కల్పన, పంచమర్త సరిత, గిరగాని హైమ, రమాదేవి, ఎథిపతి శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



హెచ్‌ఎం మురళిని సన్మానిస్తున్న సర్పంచ్

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నేపల్లి గ్రామంలోని జెడ్పీ స్కూల్ హెచ్‌ఎంగా పని చేసిన మురళిని, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆనంద్‌కుమార్‌ను సర్పంచ్ గొడిశాల రాంబాబు శనివారం శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి అని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డే



నెక్కొండ: మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నెక్కొండ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం పెన్షనర్స్ డే నిర్వహించారు. పెన్షన్ కోసం కృషి చేసిన నకారా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్ మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ రవి, సంఘం బాధ్యులు కుడికాల సోమశేఖరం, ఉపేందర్‌రెడ్డి, పొగాకుల సుభద్ర పాల్గొన్నారు.

'కస్తూర్బా' విద్యార్థినులకు అభినందన



చెన్నారావుపేట: జిల్లా స్థాయి యువజన పోటీల్లో ప్రతిభ చాటిన స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినులను స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జిల్లా స్థాయి జానపద నృత్యం పోటీలో ఇంటర్ విద్యార్థినులు స్రవంతి, దివ్య, బిందు, సుస్మిత, లక్ష్మీ, కావ్య, అనుశ్రీ, కమల, పూజ, లావణ్య, సంతోశ, ఝాన్సీ తెలుగు ఉపాధ్యాయురాలు తేజస్విని ప్రోత్సాహంతో గ్రూప్ సాంగ్‌లో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. లైఫ్ స్కిల్స్‌లో భాగంగా పోస్టర్ మేకింగ్‌లో గైడ్ టీచర్ పల్లవి, ఫిజిక్స్ టీచర్ ప్రోత్సాహంతో బీ.అంజలి రెండో స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నట్లు చెప్పారు.



నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి



నల్లబెల్లి : నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



రాయపర్తి: శ్రీమహాత్మా స్కూల్‌లో..



నర్సంపేట రూరల్ : బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నర్సంపేట: పట్టణంలోని అక్షర ద స్కూల్, బిట్స్ పాఠశాలలో శనివారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి మాట్లాడారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతికి చిహ్నమన్నారు. విద్యార్థులు ఇతరుల పట్ల ప్రేమ, శాంతితో మెలగాలని సూచించారు. విద్యార్థులు క్రిస్మస్ జీవిత చరిత్రను తెలిపేలా స్కిట్ ప్రదర్శించారు. అనంతరం వింటర్ సీజన్ సెలబ్రేషన్ నిర్వహించారు. విద్యార్థులు స్వెటర్స్, మఫ్లర్స్, గ్లౌసులు, సాక్స్‌లు, మంకీ క్యాప్స్ ధరించి సందడి చేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ఏఓ సురేశ్, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, బిట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నర్సంపేట రూరల్ : లక్నేపల్లి గ్రామ శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో విద్యార్థులు పలు వేషాధారణలతో నృత్యాలు చేశారు. అనంతరం బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి కట్ చేసి విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శనతో అలరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని నాటక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్కూల్ కరస్పాండెంట్ మరియ దాసు, ప్రిన్సిపాల్ మేరీ ఉషారాణి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు సాంబమూర్తి, రాజేందర్, రాజసాహెబ్, అంజాద్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్రీమహాత్మా హై స్కూల్‌లో...

రాయపర్తి: మండల కేంద్రంలోని శ్రీమహాత్మా హైస్కూల్‌లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శిభపాల్, డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎనగందుల సంతోశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, దయాకర్, రవీందర్, రాజు, సునిల్, సరిత, అనిత, రాజేశ్వరి, సరస్వతి, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

పేద క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

నల్లబెల్లి: యేసుక్రీస్తు చూపిన బాటలో సమాజంలోని ప్రతీఒక్కరు పయనించాలని సీసీఓసీ నర్సంపేట డివిజన్ కమిటీ సెక్రటరీ రెవరెండ్ ఆర్.కొమురయ్య కోరారు. మండలంలోని నారక్కపేటక గ్రామంలోని పెర్షహోము బాప్టిస్టు చర్చిలో తెలంగాణ ప్రభుత్వం తరపున పేద క్రైస్తవులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. తొలుత దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రాండ్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం రెవరెండ్ కొమురయ్య మాట్లాడారు. క్రైస్తవులు ఏసుక్రీస్తు స్మరణలో జీవించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు వక్కల చంద్రమౌళి, సీసీఓసీ బాధ్యులు ఆనంద్ రాజు, స్థానిక సంఘ కాపరి రెవరెండ్ మనోహర్, నల్లబెల్లి కమిటీ సెక్రటరీ రూబెన్, పాస్టర్లు ధనుంజయ, సిమోన్, సంసోన్, పౌలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని చర్చిలో క్రైస్తవులకు తహసీల్దార్ భారతి, ఎంపీపీ బాదావత్ విజేందర్ దుస్తులు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్దన రమేశ్, ఎస్సై శ్రీనివాస్, ఆర్‌ఐ స్వామి, ఎంపీఓ శ్రీధర్ రాజు, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రవిపాల్, కార్యదర్శి జోసఫ్ జయరాజు, అబ్రహం, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, రంజిత్, స్వామి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని చలపర్తి చర్చిలో క్రైస్తవులకు క్రిస్మస్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముదరకోల శారద, ఆర్‌ఐ రాంబాబు, వివిధ ప్రార్థనా మందిరాల పాస్టర్లు పాల్గొన్నారు.

నెక్కొండ: మండల కేంద్రంలో పేద క్రైస్తవులకు డిప్యూటీ తహసీల్దార్ రవి దుస్తులు పంపిణీ చేశారు. 160 మందికి దుస్తులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి, ఆర్‌ఐ నరేందర్ పాల్గొన్నారు.

రాయపర్తి: స్థానిక మన్నా చర్చిలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూర్య, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, పాస్టర్లు జోసెఫ్, నెల్సన్, గాడిపెల్లి ఆనంద్, యోబు, రత్నపాల్, యాకూబ్ పాల్గొన్నారు.

అవగాహన కల్పించడమే ధ్యేయం



వర్ధన్నపేట: మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్



పర్వతగిరి: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములు చేయడమే 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ధ్యేయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ తెలిపారు. ఆ యాత్ర మండలంలోని ల్యాబర్తి, కొత్తపల్లి గ్రామాలకు శనివారం చేరుకోగా శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసమే అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులకు అందుతాయని తెలిపారు. ప్రజలు పథకాలపై చైతన్యవంతులై వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, నాయకులు కొండేటి సత్యం, చీటూరి రాజు, పెద్దూరి రాజ్‌కుమార్, విక్కీ పాల్గొన్నారు.

పర్వతగిరి: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర మండలంలోని ఏనుగల్ గ్రామానికి చేరుకోగా బీజేపీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ అనుబంధ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినోద్‌కుమార్, బీజేపీ నాయకులు గుగులోతు రవి, సోమ విజేందర్, కుమార్, తదతరులు పాల్గొన్నారు.

త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మాణం

● సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మించనున్నట్లు సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సొసైటీ ఆవరణలోని స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజ, బానోతు పూల్‌శంకర్, మహేందర్‌రెడ్డి, మంచాల సదయ్య తదితరులు పాల్గొన్నారు.